# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 17 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8


## క్షేత్రస్థాయిలో పిజిఆర్ఎస్ అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



- అర్జీదారుని భూమి విషయమై సమగ్రంగా జిల్లా కలెక్టర్ పరిశీలన
- గుంతకల్ మండల కేంద్రం పరిధిలో ని నక్కల దొడ్డి గ్రామ పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**గుంతకల్లు ఏప్రిల్ 16 మనం న్యూస్ :** క్షేత్రస్థాయిలో రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన (పీజీఆర్ఎస్) అర్జీని జిల్లా కలెక్టర్

మిగతా 2లో

## ప్రజారంజక పాలన అందిస్తాం

- మరో 15 ఏళ్ళ పాటు ముఖ్యమంత్రి చంద్రబాబే
- కష్టపడ్డ ప్రతి కార్యకర్తనూ ఆదుకొంటాం
- కనేకల్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్ కాలవ



**కణేకల్ ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ప్రజారంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబే రాబోయే 15 ఏళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తపరిచారు. కనేకల్లు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల వైకాపా అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరింపులకు తలొగ్గక ధైర్య సాహసాలతో ప్రాణాలను సహితం లెక్కచేయక వీరోచిత పోరాటం చేసిన కార్యకర్తల త్యాగాల ఫలితంగానే గత ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిందన్నారు. విలువకట్టలేని వారి త్యాగాలను నేడు అధికారంలో ఏనాడు మరచిపోలేదని స్పష్టం చేశారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాస్త అటు ఇటుగా న్యాయం జరుగుతుందని, తప్పక ఆ బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. పార్టీపై అంకితభావం, అధినేతపై విశ్వాసం, తన పట్ల అభిమానంతో అంతా కలసికట్టుగా పనిచేశారని అభినందించారు. ప్రజా సమస్యలపై ఏ విధంగా అయితే ప్రభుత్వం పని చేస్తుందో... అంతే బాధ్యతగా పార్టీ క్యాడర్ కోసం పని చేస్తామన్నారు. ఎన్నికల

మిగతా 2లో

## ప్రజలకు అనుసంధాన కర్తలుగా ఉద్యోగులు పనిచేయాలి

- ప్రభుత్వ ఉద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం
- అనంతలో నూతన ఎన్జీఓ హోంను ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా ఉద్యోగులు పని చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు పేర్కొన్నారు. నగరంలోని టవర్ క్లాక్ వద్ద నూతనంగా నిర్మించబడిన ఎన్జీవో హోం ను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వంలో వివిధ సంక్షేమ ఫలాలను ప్రజలకు త్వరగా అందించడానికి అధికారులకు, నాయకులకు మధ్య అనుసంధానంగా ఉద్యోగులు పనిచేయాల న్నారు. కార్యాలయంలో ప్రజలు ఎవరైనా సమస్యల కోసం వస్తే వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఉన్నత అధికారులకు తెలియజేసి ప్రజల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.

**అనంతపురం, ఏప్రిల్ 16 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుం దన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఉద్యోగులకు ఒకటో తారీకునే జీతం ఇవ్వాలని, రు.30 కోట్ల బకాయిలను చెల్లించడానికి రు.7.5 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సీఎం వివిధ దఫాలుగా నిధులు విడుదల చేస్తున్నారన్నారు., ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఉద్యోగులు స్వేచ్ఛాయుతంగా పనిచేస్తున్నార న్నారు. జిల్లాలో ఏవైనా సమస్యలుంటే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పిఆర్సి అంశాన్ని ఉద్యోగుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.తన గెలుపులో ఎన్జీఓల పాత్ర ఎంతో ఉందన్నారు. ఉద్యోగులు తనకు ఎన్నికలకు మునుపు అందించిన సహకారాన్ని తాను ఎప్పటికీ మరువలేనన్నారు. గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లుకు తమ కూటమి ప్రభుత్వం ఉపశమనం కలిగించిందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన డీఏలు, అరియర్స్, జీపీఎఫ్, ఏపీజీఎస్ఐలు తదితర వాటిని ఒక్కొక్కటికి చెల్లిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రయత్నం చేస్తోందన్నారు. ఇప్పటికే జీపీఎఫ్, ఏపీజీఎలలకు సంబంధించి దాదాపు రూ. 7500 కోట్లు బకాయిలు చెల్లించిందన్నారు.మరోవైపు ఉద్యోగులకు అందాల్సిన డీఏలపై ఇప్పటికే చర్చలు జరుపుతున్నారన్నారు. త్వరలోనే వాటిని సైతం ఉద్యోగులకు అందించే అవకాశం ఉందన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఏపీఎన్జీఓ జిల్లా కార్యాలయాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు.నేడు నూతన భవనం

మిగతా 2లో



## పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి




- అన్ని కంపెనీల నుండి రసాయన నిల్వ వివరాలు నివేదికను సమర్పించాలి
- కంపెనీల కర్మాగారం చట్టం పటిష్టంగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి , ఏప్రిల్ 16 మనం న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డిఐఈపిసి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధిపథంలోకితీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాల నుకున్న వారికి ఆర్థికప్రొత్సాహాన్నిఅందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పెండింగ్లో ఉన్న అన్నిదరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు , సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్ష

మిగతా 2లో

## కేసుల ఛేదింపులో రాష్ట్ర వ్యాప్తంగా సత్యసాయి జిల్లాకు రెండవ స్థానం..

- 26 ఏళ్ళ క్రితం జరిగిన బాలుడి హత్య కేసు నిందితుని పెళ్ళి పత్రిక ఆధారంగా ఛేదించిన సత్య సాయి జిల్లా పోలీసులు....
- రాష్ట్ర డిజిపి చేతులు మీదుగా అవార్డు అందుకున్న శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న
- జిల్లా ఎస్పీ వి.రత్న బృందానికి డీజీపి ప్రశంసలు..
- ఇదే స్ఫూర్తితో జిల్లాను, పోలీస్ వ్యవస్థను అగ్రగామిగా ఉంచాలని సూచన

**పుట్టపర్తి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ నేరపరిశోధనలోప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏబీసీడీ అవార్డులలో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసు రాష్ట్రం లోనే రెండవ స్థానం కైవసం చేసుకుంది.శ్రీ సత్య సాయిజిల్లా మడకశిర తాలూకా గుడిబండ మండలం దిన్నేహట్టి గ్రామంలో 1998 అక్టోబర్ 2న

మిగతా 2లో



# ప్రజలకు అనుసంధాన కర్తలుగా ఉద్యోగులు పనిచేయాలి

నిర్మించుకున్నారని, వారికి ఏ సమస్య ఉన్న తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.అలాగే పార్కింగ్ సమస్య తన దృష్టికి తీసుకొచ్చారని ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యేదగ్గుపాటిపేర్కొన్నారు.కార్యక్రమంలో ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఎన్జీవో సంఘం జిల్లా ఆధ్యక్ష ,కార్యదర్శులుచంద్రశేఖర రెడ్డి, చంద్రమోహన్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దస్తగిరిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, ప్రసాద్ యాదవ్, కార్యవర్గ సభ్యులు,జిల్లాలోని అన్ని శాఖల ప్రభుత్వోద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజారంజక పాలన అందిస్తాం

ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కోటి అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. చేసిన అభివృద్ధి చెప్పుకోలేకపోతే పార్టీకి నష్టం వాటిల్లుతుందన్నారు. అదే విదంగా ప్రతిపక్షాల విషయంలో అప్రమత్తంగా ఉంటూ... ప్రభుత్వం పై చేస్తున్న విష ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు విషయంలో ఎంతో కష్టపడి పని చేశారన్నారు. కుటుంబ సాధికారిత సారధి ఎంపిక ప్రక్రియ త్వరితగతిగా పూర్తి చేయాలన్నారు. అలాగే బూతు కమిటీల్లో 40శాతం యువతకు ప్రాధ్యాన్యత ఉండేలా చూడాల న్నారు. దానివల్ల కొత్తదనంతో ఉత్స హంగా పనిచేయటానికి అవకాశమే ఉందన్నారు. బూతు కమిటీలకు కన్వీనర్, కో కన్వీనర్ల ఎంపిక జాగ్రత్తగా చేపట్టాలన్నారు. గ్రామ, మండల కమిటీల ఎంపిక ప్రక్రియకు ఎవరిని ఎంపిక చేయాలనుకొంటున్నారో కలసికట్టుగా నిర్ణయం తీసుకోవాలన్నారు.



# పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి

21 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏపీఐఐసీ 1దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.ఏపిపిసిబి 18 దరఖాస్తులు ముందుకు పంపబడ్డాయి మరియు ఒక దరఖాస్తు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైర్ సర్వీస్ 1 పెండింగ్‌లో ఉన్నాయి.దరఖాస్తును క్లియర్ చేయడానికి. ఐ డి పి 2022-23 కింద వడ్డీ సబ్సిడీ తిరిగి చెల్లించడానికి 20 క్లెయిమ్‌ల జాబితాడిఐఈసి సమావేశంలో ఆమోదించబడింది.యం ఎస్ టెక్సపోర్ట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహణ మార్పుకు అనుమతి డిఐఈపిసి సమావేశంలో ఆమోదిం చబడింది. యం ఎస్ శ్రీఫాల్ లైఫ్ సైన్సెస్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ డిఐఈపిసి వద్ద సమయం పొడిగింపును అభ్యర్థిస్తోంది నిర్ణయం పెండింగ్ లో ఉంది తెలిపారు.జిల్లాలో ఆఫ్ సైట్ కెమికల్ ఎమర్జెన్సీఏర్పడినపుడు దానిని సమర్ధవంతంగా అదువు చెయ్యడానికి ప్రజలకు మరియు పర్యావారణానికి ఎటువంటి నష్టం జరుగకుండా ఉండేందుకు కావలసిన ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ని రూపొందించాలని దాని ప్రకారం మోక్ డ్రిల్స్ ను కండక్ట్ చెయ్యాలని అధికారులను మరియు ఫ్యాక్టరీస్ యజమాన్యాలను ఆదేశించారు. ఫ్యాక్టరీలలో భద్రత ప్రమాణాలను పాటించాలని ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలను తీసుకోవాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు సమావేశం నిర్వహించాలని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫాక్టోరీస్ కృష్ణమూర్తి గారిని ఆదేశించారు.అన్ని కంపెనీలు పరిశ్రమల ప్రాంగణంలో 500కే యల్ లోపల రసాయన నిల్వ ట్యాంకులను నిల్వ చేయాలని పేర్కొన్నారు.కియా మరియు హ్యుందాయ్ ట్రాన్సిస్ కంపెనీలను వ్యక్తిగతంగా సందర్శించి రసాయన నిల్వ వివరణాత్మక నివేదికను సమర్పించాలని ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ను ఆదేశించారు. సి ఎస్ ఆర్ కార్యకలాపాలు సమీక్షించారుఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, డిపిఓ సమంత, ఎల్ డి ఎం రమణ కుమార్, కర్మ గారాల శాఖ అధికారి కే కృష్ణమూర్తి, జిల్లా ఫైర్ ఆఫీసర్ హేమంత రెడ్డి, సిపిఓ విజయ్ కుమార్, నాబార్డ్ అధికారి అనురాధ, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కేసుల చేదింపులో రాష్ట్ర వ్యాప్తంగా సత్యసాయి జిల్లాకు రెండవ స్థానం..

తిప్పే స్వామి తన భార్యపై ఉన్న అనుమానంతో ఆరు నెలల బాబు ( శివలింగయ్య ) ను గొంతు నలిమి హత్య చేశాడు. ఈమేరకు అప్పట్లో బాబు తల్లి గుడిబండ పోలీస్ స్టేషన్లో 1998 అక్టోబర్ 18న ఫిర్యాదు చేసింది. అప్పట్లో ఈ సంఘటన సంచలనం సృష్టించ అప్పటి నుండి నిందితుని ఆచూకీ లబించలేదు వి.రత్న ఎస్పి గా భాద్యతలు స్వీకరించిన తరువాత, రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా లో పాత కేసులు గుర్తించి వాటిని ఛేదించాలన్న సంకల్పం తో జిల్లా లో ప్రతేక పరిశోదన టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగినది. గత సంవత్సరం నవంబర్ నెల లో జిల్లా ఎస్పి పోలీస్ పల్లె నిద్ర ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు, ఈ క్రమంలో మడకశిర మండలం దిన్నేహట్టి గ్రామంలో అప్పటి ఎస్సై ముని ప్రతాప్ మరియు సీఐ రాజకుమార్ పల్లె నిద్రలో భాగంగా ప్రజలతో మాట్లాడుతూ 26 సంవత్సరాల కిందట బాలుడి హత్య కేసు గురించి పల్లె నిద్ర లో భాగంగా ప్రజలతో విచారించగా దీనికి సంబంధించిన కొంత సమాచారం లభించింది. దాని ద్వారా ఎస్పీతో సంప్రదించి జిల్లా నుండి నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నాలుగు పోలీసు బృందాలు సాంకేతిక పరిజ్ఞానంతో 2024లో జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, ఒక పెళ్లి పత్రిక ఆధారంగా బాలుడి తండ్రి తిప్పే స్వామిని అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మూడు నెలకు ఒకసారి నేర పరిశోధన విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరచిన పోలీసులకు ఏబిసిడి అవార్డును ప్రకటిస్తుంది..ఈ విషయం లో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులకు ఈ కేసులో 26 సంవత్సరాల తరువాత నిందితుడిని అరెస్ట్ చేసినందుకు పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా అందించే ఏబిసిడిఅవార్డుల్లో శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు రాష్ట్రంలో రెండవ స్థానం లభించింది. కేసు దర్యాప్తులో సాహసం, నైపుణ్యాన్ని చూపిన శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ బృందం మరియు పెనుగొండ సబ్ డివిజన్ మరియు మడకశిర సర్కిల్ పోలీసుల కృషిని ప్రశంసిస్తూ, రూ.60,వేల నగదు అవార్డుతో పాటు రెండవ బహుమతిని జిల్లా ఎస్పీ కి ప్రదానం చేశారు. బుధవారం ఈ అవార్డును విజయవాడలోని డి.జి.పి కార్యాలయంలో రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా, ఐ.పి.ఎస్. చేతులమీదుగా, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న , సీఐడీ అడిషనల్ డి.జి.పి. శ్రీ రవిశంకర్, ఐ.పి.ఎస్. , లా అండ్ ఆర్డర్ ఐ.జి. మధుసూదన్ రెడ్డి, ఐ.పి.ఎస్. సమక్షంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ తో పాటు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, మడకశిర రూరల్ సీఐ రాజకుమార్, ఎస్సై ముని ప్రతాప్ , సిబ్బందికి అవార్డుతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లా పోలీసు వ్యవస్థను ముందుకు తీసుకుపోవాలని సూచించారు.ఈ కేసు సాధించడంలో ప్రత్యేక ప్రతిభను కనబరిచిన టీంను రాష్ట్ర డిజిపి అభినందించారు

# క్షేత్రస్థాయిలో పిజిఆర్ఎస్ అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

డాక్టర్ వినోద్ కుమార్.వి, తనిఖీ చేశారు. బుధవారం సాయంత్రం గుంతకల్ మండల కేంద్రం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ల్ వచ్చిన అర్జీని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అర్జీదారుల పిటిషన్ పై సమగ్రంగా పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో వచ్చినటువంటి సమస్యలను సీరియస్ గా తీసుకొని నాణ్యతతో పరిష్కరించే విధంగా ప్రతివారం ఒక అర్జీదారుని, రైతు పొలం దగ్గర లేదా ఇంటి వద్దకు వెళ్లి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చేసే విధంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎనిమిది మంది నియోజకవర్గం ప్రత్యేక అధికారులు వెళ్లడం జరుగుతున్నదన్నారు. అందులో భాగంగా గుంతకల్లు మండలం నక్కలదొడ్డి గ్రామ పరిధిలోని వి.మునే నాయక్ సన్నాఫ్ మంగు నాయక్ అనే అర్జీదారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వేదికలో సర్వేనెంబర్ 342 నందు ఎల్ పి ఎం నెంబర్ 1214లో విస్తీర్ణంలో 84.94 ఎకరాలపైకి నాలుగు ఎకరాల భూమికి హద్దులు చూపించిఅసైన్మెంట్ సబ్ డివిజన్ కొరకు అర్జీని సమర్పించి ఉన్నారు.ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సంబంధిత పొలంలో పర్యటన చేసి సమగ్రంగా వివరాలు ఆరా తీశారు. విలేజ్ సర్వేయర్ పిటిషన్‌తో చదివించారు. జిల్లా కలెక్టర్ అర్జీదారునికి అర్జీ ఎక్కడ ఇచ్చారని అడగగా, అర్జీదారుడు మండల స్థాయిలో ఒక అర్జీని, జిల్లాస్థాయిలో ఒక అర్జీని ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ కి తెలిపారు.అర్జీదారుడు సాగు చేస్తున్న భూమి హద్దులను అడిగి తెలుసుకున్నారు. విలేజ్ సర్వేయర్ దీనిపై ఏమి చర్యలు తీసుకున్నారో తెలపాలని జిల్లా కలెక్టర్ అడిగారు. విలేజ్ సర్వే సమాధానంగా ఈ భూమిని జనవరి నెలలో రీ సర్వే చేయడం జరిగిందని, రీసర్వే నందు అర్జీదారుడు సాగు చేస్తున్న భూమిని గట్టు మేరకు సర్వే చేయడం జరిగిందని, ఎల్.పి.ఎం 1214 లో విస్తీర్ణం 84.94 ఏ-సీ ఉన్నదని, కానీ అర్జీదారుడు సాగు చేయుచున్న గట్టు వేరొక సర్వే విస్తీర్ణంలో 1.54 ఎకరాల భూమి ఉన్నదని, కావున మీ యొక్క అనుభవంలో ఉన్న విస్తీర్ణం సబ్ డివిజన్ చేయాలని చెప్పడం జరిగిందని జిల్లా కలెక్టర్ కి విలేజ్ సర్వేయర్ తెలిపారు. మునినాయక్ భూమి పక్కన ఉన్నటువంటి రైతులతో జిల్లా కలెక్టర్ వీరికు ఎన్ని ఎకరాల భూమి ఉందని, ఎప్పటినుండి తెలుసని, వారిని అడిగారు. వారు మునేనాయక్ నాలుగు ఎకరాలు పొలం ఉందని వారు తెలపగా, రీసర్వే నందు పక్కనున్న వేరొక సర్వే నెంబర్లు ఈ భూమి పోవడం జరిగిందని, అందువల్ల తక్కువ ఉందని వారు తెలిపారు. వీఆర్వోను పసలీ నందు మునినాయక్ పేరు నమోదయి ఉన్నదా లేదా అని అడిగి తెలుసు కున్నారు. ఇది ఈ సర్వే సంబంధించిన సమస్య కాదని, ఇది ఒకే సర్వే నెంబర్ నందు ఉన్నదని, ఈ సర్వే నెంబర్ నందు సబ్ డివిజన్ కాలేదని, దాదాపు 85 ఎకరాల వరకు వివిధ పట్టాదారు పాసుపుస్తకాలు నందు నమోదయి ఉన్నారని, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం నోటీసులు ఇచ్చి సబ్ డివిజన్ చేయాలని ఆదేశించారు. సర్వే నంబర్లు ఉన్నటువంటి 35 మంది రైతులకు నోటీసులు ఇచ్చి వారి అందరి డాక్యుమెంట్స్ ను, సాగులో ఉన్న భూమిని పరిశీలించి, అందరూ హాజరయ్యే విధంగా చూసి, వారి సమక్షంలో సబ్ డివిజన్ ను 15 రోజుల్లో పూర్తి చేయాలని తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, విలేజ్ సర్వేయర్,వీఆర్వో సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రమాదేవి, ఆర్ఎస్డిటి షేక్షావలి, విలేజ్ సర్వేయర్ శ్రావణి, వీఆర్వో విశ్వనాథ్, సంబంధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్...

**కూడేరు ఏప్రిల్ 16 మనంన్యూస్:** కూడేరు మండల పరిధిలోని మరుట్ల మూడవ కాలనీ గ్రామానికి చెందిన బిజెపి యువ మోర్చా జిల్లా నాయకుడు ధనుంజయులు వివాహం పెన్నహోబలం లక్ష్మీ నరసింహ దేవాలయం ప్రాంగణంలోని టీటీడీ కల్యాణ మండపం నందు ధనంజయ వివాహానికి హాజరు కావడం జరిగింది, అదే గ్రామానికి చెందిన పెళ్లి కుమార్తె స్రవంతి నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కరుట్లపల్లి మలోబులు, ఉరవకొండ మండల మాజీ అధ్యక్షులు వన్నప్ప, కూడేరు బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజు, బిజెపి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు మల్లోబులు, మండల అధ్యక్షుడు, జిల్లా నాయకులు రవి,మల్లికార్జున. మహేంద్ర, సురాజ్ తదితరులు బిజెపి నాయకులు వివాహ శుభకార్యంలో పాల్గొని నూతన దంపుతులను ఆశీర్వదించారు...



# అనంతపురంలో సురక్ష వెహికల్ ద్వారా నేరాలపై అవగాహన

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదే శాల మేరకు ప్రజలు నేరాల బారిన పడకుండా అవగాహన చేయడానికి "సురక్ష"ఎల్ఈడి డిస్ప్లే బొలేరో వాహనాన్ని స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోనితాడిపత్రిబస్టాండు, తదితర జన సమ్మర్ద కూడళ్లలో ఉంచి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ ప్రజల్ని అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైంజాబ్‌ఫ్రాడ్స్,ఏపీకి ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ(హెల్మెట్/సీట్‌బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) ...గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.



# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

– ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్న ప్రైవేటు కళాశాలలు – ఫీజులు చెల్లించలేక పనులకు వెళ్తున్న విద్యార్థులు

– విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చింది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే – వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్

**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు నగరంలో వైస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఎ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిల్ని కూటమి సర్కారు చెల్లించని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకి దూరమవుతున్నారని తెలిపారు కూటమి ప్రభుత్వ పది నెలల పాలనా కాలంలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్య కి దూరం అవుతున్నారని మండి పడ్డారు. గత బకాయిలు 3,900 కోట్ల రూపాయిలకు ప్రభుత్వం కేవలం 1300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. అది కూడా మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి యువత పోరు కి పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమించిన తర్వాతే విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 3,900 కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. కానీ కేవలం బడ్జెట్ లో 2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని తెలిపారు. పరీక్ష ఫీజుల కోసం కోర్సు ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా కానీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. విద్యార్థుల్ని కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. గత జగన్మోహన్ రెడ్డి హయంలో ప్రతీ క్వార్టర్ ఫీజు ఏ నెలలో ఇస్తున్నారో స్పష్టంగా పత్రికల్లో ప్రకటనలిచ్చి మరీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసారని పేర్కొన్నారు. కూటమి పాలనలో కళాశాల ఖాతాల్లోకి మంజూరు చేస్తామని తెలిపి ఇవ్వడం లేదని దుయ్య బట్టారు. సెమిస్టర్ వారీగా ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని ఒత్తిడి చేస్తుంటే వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల్ని విద్యకి దూరం చేసే కూటమి చర్యలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు, నియోజకవర్గ అధ్యక్షులు నక్క నారప్ప మాట్లాడుతూ విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రుల ఆవేశానికి గురి అవ్వక తప్పదు అని విద్యా అభివృద్ధి చెందించక మంత్రి విద్యా వ్యవస్థ ల నాశనానికి పునుకున్నారు అని తెలిపినారు త్వరలో ఉద్యమాలు కూడా బలంగా చేస్తాము అని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు కార్యక్రమంలో విద్యార్థి విభాగం పట్టణ నాయకులు మని,శాంతు,గణేష్,జయరెడ్డి, ఫయాజ్,పవన్,ప్రదీప్,విష్ణు సాయి యాదవ్, శర్మహ్,సూర్య,రాహుల్రెడ్డి,నరసింహ,రాజు, రాజశేఖర్ యాదవ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



# కనుల పండుగగా నూతన రామాలయ ప్రారంభోత్సవం

**చిలమత్తూరు, ఏప్రిల్ 16, మనంన్యూస్ :** మండలపరిధిలోనిసోమగట్ట పంచాయితీ ఎస్. కొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభోత్స వం బుధవారం కనులపండుగగా జరిగింది. స్థానిక ఎంపీటీసీ భర్త, వైసీపీ మండల మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులంతా కలిసి నిర్మించిన దేవాలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా చేశారు. పురోహితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య సీతా రాముల విగ్రహాలకు ప్రాణప్రతిష్ట చేశారు. భక్తి శ్రద్దలతో హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుని కృపకుపాత్రుల య్యా రు. మూడు రోజుల నుంచి 10 మంది పురోహితులు వివిధపూజ కార్యక్రమాలు చేశారు. వీరిలో ఇద్దరు పురోహితులు అయోధ్య రామునిసన్నిధానంనుంచిరావడంవిశేషం. అనంతరం శుభకార్యానికి హాజరైన భక్తులకు ప్రభాకర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,పక్కగ్రామాలనుంచిశ్రీరామునిభక్తాధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పోషన్ పక్వాడ చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమంలో సిడిపిఓ వెల్లడి

**అగళి ఏప్రిల్ 16 మనం న్యూస్:** మండల పరిధిలోని హెచ్ డి హళ్ళి పంచాయితీలో గల ఉల్లేకెర అంగన్వాడి కేంద్రం లో ఐసిడిఎస్ సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ, పక్షోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పిటిసి ఉమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ చిరుధాన్యాల పైన గర్భవతులు,బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, అవగాహన కలిగి ఉండాలని ఈ చిరుధాన్యాల వల్ల పౌష్టికాహారం లభిస్తుందని అన్ని రకాల పోషక విలువలు కలిగిన పదార్థాలను ప్రదర్శనలో ఉంచి చూపిస్తూ పలు సూచనలు సలహాలు తెలియపరిచారు. తృణధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, జొన్నలు,సజ్జలు,ఉలవలు, ఆరకులు,ఆకు కూరలు, కూరగాయలు, తినడం వల్ల అనారోగ్యాలు దరిచేరవని అన్నారు. రక్తహీనత ఉన్న వారు ప్రతిరోజు పచ్చి వేరుశనగ విత్తనాలతో పాటు బెల్లాన్ని కలిపి తీసుకోవడం ద్వారా రక్త వృద్ధి చెంది ఆ సమస్య నుంచి బయటపడవచ్చని తెలిపారు. అనంతరం జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ అన్ని రకాల పోషక విలువలు కలిగిన పండ్ల రసాలు అప్పుడప్పుడు తాగుతూ ఉండాలని అలాగే పచ్చి కూరగాయల జ్యూస్ తాగాలని వాటి వల్ల సంక్రమించే విటమిన్లు ప్రోటీన్లు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉమేష్, సర్పంచ్,ఎంపీటీసీ జయమ్మ తనయుడు సురేష్,దేవరాజు,ఎమ్ ఎల్ హెచ్ పి హేమ, సిడిపిఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ లీలావతి,అంగన్వాడీ కార్యకర్తలు రమ్య,రంగలక్ష్మి,రమాదేవి, జయమ్మ, శిల్ప, రమామణి, వీణ, శోభ,సావిత్రమ్మ, నరసమ్మ, వెంకమ్మ, సుధారాణి, అనితలక్ష్మి, గంగమ్మ, పద్మ, సుశీల, అనుసూయమ్మ తదితరులు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, చిన్నారుల తల్లులు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధ తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన రైతు లింగమయ్య



**సింగనమల ఏప్రిల్ 16 మనంన్యూస్ :** శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన బోయలింగమయ్య వ్యవసాయంలో గిట్టుబాటు ధరలు లేక వేసిన పంట నష్టాల పాలతో అప్పు తెచ్చుకున్న వాళ్లకి కట్టలేక తీవ్ర మనోవ్యాధనకు గురై గుండెపోటుతో మృతి చెందారు ఆయన మృతికి పలువురు సంతాపం తెలియజేస్తూ ఈ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కుటుంబానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలవాలి అన్నారు

# వైద్యం ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేసిన దాసరి వెంకటరమణ

**సింగనమల ఏప్రిల్ 16 మనంన్యూస్ :** సింగనమల మండలం గురుగుంట్ల గ్రామంగ్రామానికి చెందిన శివలక్ష్మి నాలుగు సంవత్సరాలు చిన్నారికి వేడివంట నూనె మీద పడి గాయాలు అయిన విషయం తెలుసుకున్న నాగులగుడ్డం వెంకటరమణ వైద్యం ఖర్చులు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలానే మందులకు వైద్యం ఖర్చులకు అవసరమైతే ఇంకా కొద్ది వరకు సహాయం చేస్తానని ఆ కుటుంబానికి భరోసానిచారు అలాగే అదే గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుకి గాయాలు కావడంతో చికిత్స కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు నాగులగుడ్డం వెంకటరమణ వారి ఇంటి దగ్గరికి వెళ్లి వైద్యం ఖర్చులకోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కృష్ణారెడ్డిని పరామర్శించి వారితో మాట్లాడుతూ వైద్యం ఖర్చులు వచ్చేవారం కూడా మరికొంత ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో శివ రామకృష్ణ పవన్ సతీష్ మునీంద్ర నాగరాజు వన్నూరప్ప మళ్లీ నాగముని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు





# సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ లపై అప్రమత్తంగా ఉండాలి

– సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టి – నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బు పంపరాదు

– నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తులు – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 16 మనం న్యూస్ :** సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టించి.. నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడుతున్నారని, నకిలీ అకౌంట్ లపై సహ ఉద్యోగులు, ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. సహ ఉద్యోగులైనా, తెలిసినవారైనా నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బులు పంపరాదన్నారు. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టించి డబ్బులు అడుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, జిల్లాలో ఒక



మున్సిపల్ కమిషనర్, ఒక తహసిల్దార్, ఇతర ఉన్నతాధికారుల నకిలీ అకౌంట్ లను సోషల్ మీడియాలో సృష్టించి డబ్బులు కావాలనిఅడగడం జరిగిందన్నారు. ఈ విషయమై ప్రతి ఒక్కరూ అత్యంతఅప్రమత్తంగాఉండాలన్నారు. పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతనే డబ్బులు పంపాలని సూచించారు. తెలిసినవారైనా, సహఉద్యోగులైనమెసేజ్లువచ్చినవెంటనేడబ్బులు పంపరాదని, వారితో ఫోన్లో మాట్లాడి నిర్ధారించుకోవాలని, నకిలీ అకౌంట్ల విషయమై తమ పొరుగు వారికి కూడా తెలియజేయాలన్నారు. ఎవరికైనా సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ల నుంచి మెసేజ్ లు వచ్చినవెంటనేపోలీసులదృష్టికితీసుకురావాలన్నారు.పలు సంఘటనలు జరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

# గడ్డివాముకు నిప్పు - సిపిఎం నాయకుల పరామర్శ

**చిలమత్తూరు, ఏప్రిల్ 16, మనం న్యూస్:** చిలమత్తూరు మండలంలోని మొరంపల్లి గ్రామంలో మంగళవారం గుర్తు తెలియని దుండగులు రైతు రామచంద్రారెడ్డికి చెందిన మొక్కజొన్న గడ్డివామును నిప్పుపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, మండల కార్యదర్శి వెంకటేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతును పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.ఐదు ట్రాక్టర్ల గడ్డి కాలిపోయిందని, పశువుల మేతకు తీవ్రంగా ఇబ్బందులు ఎదురవుతున్నా యని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు సమాజానికి శ్రేయస్కరంకాదనినాయకులుఅన్నారు. నిప్పుపెట్టిన దుండగులను పోలీసులు పట్టుకుని, మరోసారి



ఇలాంటి ఘటనలు జరగకుండా శిక్షించాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వం తక్షణమే బాధిత రైతుకు సహాయం చేయాలని కోరారు.

# ప్రజల సమస్యలు పరిష్కార మార్గం ప్రభుత్వం యొక్క లక్ష్యం

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**నంబులపూలకుంట ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వివిధ శాఖల వారి అధికారులు హాజరు కావడం జరిగింది. ప్రజలు తమ సమస్యలపై విన్నత పత్రలు సమర్పించడానికి మండల నాలుగు మూలల నుంచి ప్రజలు రావడం జరిగింది. వచ్చిన ప్రతి ఒక్క అర్జీని ఆయా శాఖల వారికి అప్పటికప్పుడు పిలిపించి పరిష్కార మార్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మాట్లాడుతూ నేను రాజకీయ రంగంలో ప్రవేశించినప్పుడు నుండి ఇప్పుడు వరకు మండల ప్రజలు ఆదరణ అభిమానం అలాగే ఉన్నది మండల ప్రజలు వారి అభిమానం మేరకు మండల అభివృద్ధికి నేను ఎప్పటికైనా కట్టుబడి ఉన్నానని తెలపడం జరిగింది. సామాన్య ప్రజలు వారి సమస్యలకు పరిష్కారం కొరకు కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బంది పడకూడదని ప్రజా సమస్యల పరిష్కార వేది క కార్యక్రమాన్ని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టడం జరిగింది మా ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారు లు కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు పాల్గొన్నారు.

# కేకే పాళ్యం దగ్గర కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంనకు స్థల పరిశీలన



**గుడిబండ,ఏప్రిల్ 16,మనంన్యూస్:** గుడిబండ మండలం,కెకె పాళ్యం గ్రామం వద్ద కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు బుధవారం మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్ మద్దన కుంటప్ప తదితరులు,టీడీపీ శ్రేణులు కలిసి స్థల పరిశీలన చేసారు. ఈనెల 18న శుక్రవారం గుడిబండ మండలం కేకే పాళ్యం వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంనకు శంకుస్థాపన చేసే%శీ%దుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్,తదితర మంత్రులు వస్తున్నందున స్థానిక మండల నాయకులతో కలిసి స్థలంను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, క్లస్టర్ ఇంచార్జిలు లక్ష్మీ నరసప్ప, భీమ్ రాజ్, కార్యదర్శి ప్రకాష్ , హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ కృష్ణమూర్తి, స్థానిక నాయకులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదుగూరు నుండి హిరేగుంటనూరు వరకు పాదయాత్ర

**అమరాపురం,ఏప్రిల్ 16,మనంన్యూస్:** అమరాపురం మండలం శ్రీ క్షేత్రం ఉదుగూరు శ్రీ కెంచమాంభదేవి దేవాలయం నుంచి దేవాలయం యజమాని శివకుమార్ ఆధ్వర్యంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపించి బుధవారం తెల్లవారు జామున 3-30 గంటలకు ఉదుగూరు నుంచి చిత్రదుర్గ జిల్లా హిరేగుంటనూరు శ్రీ ద్యామలాంభ దేవి రథోత్సవంనకు భక్తులు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఉదుగూ రు శ్రీ కెంచమాంభ దేవి ఆలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వరప్ప స్వామి పాదయాత్ర భక్తులను ఆశీర్వది%శీ%చి సాగనంపారు. పాదయాత్ర భక్త బృందం హిరేగుంటునూరు చేరుకొని నేడు గురువారంసాయంత్రంగంటలకుజరిగేశ్రీ అమ్మ వారి రథోత్సవంలో పాల్గొని ద్యామలాంభ దేవికి ప్రత్యేక పూజలు జరిపించి రథంలాగి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలోఉదుగూరుగ్రామానికిచెందిన కుంచిటి వక్కలిగర సముదాయంనకుచెందినసోమేనళ్ళిగోత్రంవారు8మంది భక్తులు పాల్గొన్నారు.



# షార్ అంతరిక్ష కేంద్రాన్ని పరిశీలనకు వెళ్తున్న విద్యార్థినిలు

ఆనందం వ్యక్తం చేస్తున్న పిల్లల తల్లితండ్రులు,ఉపాధ్యాయులు



**తనకల్లు,ఏప్రిల్ 16(మనంన్యూస్):** తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఈ నెల 17న శ్రీహరి కోటలోని షార్ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఈ విజ్ఞాన యాత్ర ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయబడింది.క్రాంతి కిరణ్, ప్రవళిక మరియు హరిప్రసాద్ అనే ఈ తొమ్మిదవ తరగతి విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా ఈ అవకాశాన్ని సాధించారు. క్రాంతి కిరణ్ మరియు ప్రవళిక ఇన్స్పైర్ మనక్ పోటీలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసినట్లయితే, హరిప్రసాద్ జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ యాత్రలో విద్యార్థులు అంతరిక్ష సాంకేతికత, రాకెట్ నిర్మాణం మరియు ఉపగ్రహాల గురించి నేరుగా శాస్త్రవేత్తల నుండి తెలుసుకునే అవకాశం పొందుతారు. ప్రయాణానికి సంబంధించిన అన్ని ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది. పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ముబారక్ విద్యార్థులకు మార్గదర్శకులుగా వెళ్తున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్వలీ ఈ విజయాన్ని విద్యార్థుల కష్టానికి మరియు ఉపాధ్యాయుల సహకారానికి నిదర్శనంగా పేర్కొన్నారు. తల్లిదండ్రుల కమిటీ నాయకుడు రవి ఈ అవకాశం గ్రామీణ విద్యార్థుల ప్రతిభను మరింత వికసింపజేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ యాత్ర తిరిగి వచ్చిన తర్వాత, విద్యార్థులు తమ అనుభవాలను పాఠశాల లోని ఇతర విద్యార్థులతో పంచుకుంటారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రత్యేక అవకాశాలలో ఒకటిగా నిలుస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని విద్యార్థులకు అందుబాటులోకి రావాలని పాఠశాల నిర్వహణ భావిస్తోంది. ఈ విజ్ఞాన యాత్ర విద్యార్థుల జీవితాల్లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని ఉపాధ్యాయులు తెలియజేశారు.

# నూతన డిఎస్పీ ని కలిసిన దళిత సంఘాల నాయకులు

**పెనుకొండ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** పెనుకొండ నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నరసింగప్పను బుధవారం పెనుకొండ పట్టణ దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిశుభాకాంక్షలుతెలిపారు. ఈసందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ పెనుకొండ ఎస్ డి పి ఓ పరిధిలో అనేక ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరిత˘గతిన చట్ట పరిధిలో విచారణ చేపట్టి చార్జి సీట్లు వేసి శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవా లని, అదేవిధంగా శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని డిఎస్పీని కోరారు. ఈ విషయం లోడిఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ చట్ట పరిధిలో తగిన సమయంలో అన్ని కేసులలో పురోగతి సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్రాష్ట్రకార్యదర్శి టి రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కన్వీనర్ ఎం పెద్దన్న,కోనాపురం గౌతమ్ ప్రసాద్, పెనుకొండ



ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మాజీ డీవీఎంసీ సభ్యులు ఎంఎన్ మూర్తి, ఎస్సీ ఎస్టీ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కురుగుంట గోవిందు, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు గద్దం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# 18న మడకశిర నియోజకవర్గంకు రాష్ట్ర మంత్రులు,ఎంపీ రాక

– గొట్టిపాటి రవికుమార్ అనగాని సత్య ప్రసాద్ సత్యకుమార్ సవితలు రాక – ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు









**మడకశిర,ఏప్రిల్ 16,మనంన్యూస్:** ఇదే నెల 18న శుక్రవారం మడకశిర నియోజక వర్గంనకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,బీసీ వెల్ఫేర్,జవులిశాఖ మంత్రి సవిత,హిందూపురం ఎంపీ బికె పార్థసారథి లు వస్తున్నట్లు ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ18న విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం,కొత్తగా నిర్మించే వాటికీ శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. మడకశిర మండలం వైబి హళ్లి హళ్లి ,కదిరేపల్లి. ఆగలి మండలంలో ఇనుగలూరు. అమరాపురంమండలం శివరం గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, రొళ్ల మండలం రంగనపల్లి, గుడి బండ మండలం కేకే పాళ్యం, మడకశిర మండలం గుండుమల గ్రామాలలో కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంనకు శంకుస్థాపనలు చేస్తారని వారు వివరించారు. కావున ఆయా మండలాల్లో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

# పల్లెల్లో కూలీలకు వసతులు కల్పించాలి

**రాప్తాడు, ఏప్రిల్ 16, మనంన్యూస్:** రాప్తాడు మండలంలోని పల్లెల్లో ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించి ఉపాధి హామీ పనులు చేయించాలని ఎంపీడీవో విజయలక్ష్మి,ఏపీవో సావిత్రి పిలుపునిచ్చారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో,ఏపీవో మాట్లాడుతూ వేసవిలో కూలీలకు తాగునీరు, నీడ, ఆసుపత్రుల్లోని మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వారంలో కూలీలు చేసిన పనిని రికార్డుల్లో ఖచ్చితమైన వివరాలు సేకరించి, నమోదు చేసి, ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే పథకాలను పల్లె పల్లె న వివరించాలన్నారు. కార్యక్రమంలో ఈసీ మురళి,క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు



# మహిళా చట్టాలపై అవగాహన

**పెనుకొండ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలోని దుర్గాపేటలో టీంబక్టు కలెక్టివ్ ఉచిత న్యాయ సేవా సదస్సును బుధవారం దుర్గాశక్తి సొసైటీ ఉపాధ్యక్షురాలు ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో బుధవారం మహిళ చట్టాలపై అవగాహన కల్పించారు. దుర్గాశక్తి సొసైటీ పెనుకొండ, సోమందేపల్లి మండలాల్లో9000మందిసభ్యత్వంతో పనిచేస్తోందని మహిళలు, అమ్మాయిలు అబ్బాయిలతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని తెలియజేశారు . ఈ సందర్భంగా కుటుంబంలో మహిళల నిర్ణయాధికారం బాల్య వివాహాల గురించి ఒక నాటిక రూపంలో తెలియాజేశారు. అనంతరం సొసైటీ కార్య నిర్వాహన అధికారి కవిత మాట్లాడుతూ మహిళలు ఆలోచనతో మహిళా చట్టాలు తెలుసుకొని మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అసోసియేట్స్ రవళి,పావని, మహాశక్తి సీఈఓ రమీజ, లక్ష్మీదేవి, ముంతాజ్, లక్ష్మమ్మ, కృష్ణమ్మ దుర్గాశక్తి పాలకవర్గం సభ్యులు గీత,నాగమ్మ,మరియు మహిళా పోలీస్ రిహానా, దుర్గాశక్తి సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.



# అభివృద్ధికి చిరునామా మంత్రి సత్యకుమార్

- పది నెలల్లోనే ధర్మవరంలో అభివృద్ధి పవనాలు
- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు
- కాషాయ కండువా కప్పుకున్న నేలకోట బీసీ, ఎస్సీ నాయకులు



**ధర్మవరం ఏప్రిల్ 16 మనం న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధికి చిరునామాగా నిలిచారని ఎన్.డి.యే కూటమి అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు అన్నారు. ధర్మవరం మండలం నేలకోట గ్రామానికి చెందిన బీసీ, ఎస్సీ సామాజిక వర్గ నాయకులు అదెప్ప, కోటప్ప వారి అనుచర వర్గం భారతీయ జనతా పార్టీ తత్వానికి ఆకర్షితులై బుధవారం బి.జే.పి లో చేరారు. వీరికి మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వీరు ఆకర్షితులయ్యాం న్నారు. భాజపా నాయకత్వంపై నమ్మకంతో నేడు పార్టీలోకి చేరడం హర్షణీయమన్నారు. గత వైసీపీ పాలనలో ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ధర్మవరం ప్రజలు వైసిపి పాలనలో అనుభవించిన బాధలు ఇప్పటికీ మర్చి పోలేదన్నారు. గ్రామాల్లో రోడ్లు లేక ప్రయాణం కష్టమైన పరిస్థితులు, నీటి కొరత, వైద్యం లేని పరిస్థితులు ప్రజలను ఎంతో ఇబ్బందులకు గురి చేశాయన్నారు. కాని నేడు మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషితో గ్రామీణాభివృద్ధికి పునాదులు పడుతున్నాయన్నారు. సిమెంట్ రోడ్లు, డయాలసిస్ సెంటర్‌లు, అమృత్ పథకం కింద మంజూరైన మునిసిపల్ అభివృద్ధి పనులు, మంచినీటి ప్లాంట్లు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు, హ్యాండ్లూమ్ క్లస్టర్ల స్థాపన, తదితరములన్నీ గత 10 నెలల్లోనే జరిగిన అభివృద్ధి సంకేతాలని ఆయన పేర్కొన్నారు. సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ప్రజల గుండెల్లో ఉన్నారని,ప్రజల బాధలు తెలుసుకునే ప్రజానాయ కుడని హరీష్ బాబు కొనియాడారు. మంత్రి సత్యకుమార్ నాయకత్వంలో ధర్మవరం నియోజక వర్గాన్నిఅభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల నమ్మకాన్నినిలబెట్టుకుంటూ,పారదర్శకత, అభివృద్ధి, సంక్షేమంపై నిలబడి పాలన అందించడానికి తమ భాజపా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ముందు నేలకోట గ్రామంలో సచివాలయం ఎదురుగా కొత్తగా నిర్మించిన రచ్చకట్టను హరీష్ బాబు ప్రారంభించారు.. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ నేతృత్వంలో మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడుస్తోందన్నారు.

అలాగే ధర్మవరం నియోజక వర్గంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ తీసుకుంటున్న అభివృద్ధి చర్యలు, అయన ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయడంగమనించితాముఎంతగానో ప్రభావితం అయ్యా మన్నారు.కేవలం ఓట్లు వేయించే వాగ్దానాలకే పరిమితం కాకుండా, వాటిని నెరవేర్చే నాయకత్వం తమకు కావాలన్నారు. కనుకనే తమ అనుచర వర్గంతో కలిసి తాము భాజపాలో చేరమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబటి సతీష్, మైనార్టీ సెల్ నాయకులు నబీ రసూల్, నేలకోట రాము, ఏకిల లక్ష్మీనారాయణ, ప్రకాష్‌గౌడ్,ఏలుకుంట్లలక్ష్మీనారాయణ, పోతు కుంట రాజు, సాకే చంద్ర మహేష్, నంద నాయక్ చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్థిక బకాయిలు, పీఆర్సీ సాధనకు కృషి చేయాలని వినతి



**అనంతపురం, ఏప్రిల్ 16, మనంన్యూస్ :** గత ప్రభుత్వ కాలం నుండి బకాయి ఉన్న ఉద్యోగుల ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలు సాధనకు కృషి చేయవలెనని, 12వ పీఆర్సీ నియామకం, ఐఆర్ సాధనకు కృషి చేయాలని, సీపీఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులు కొట్టి వేయించుటకు కృషి చేయాలని బుధవారం అనంతపురం జిల్లాకు చేసిన ఏపీ జేఏసీ చైర్మన్ శివారెడ్డి, ఏపీ ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్‌లను కలిసి ఏపీటీఎఫ్ (1938) అనంతపురం జిల్లా నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకుల వెంకటరెడ్డి, రవీంద్ర, అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, నగర శాఖ అధ్యక్షులు నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ చిచ్చరపిడుగు హీన ఫైజా

- ఆరేళ్ల వయసులోనే అత్యద్భుత ప్రదర్శన
- వివిధ స్థాయిల్లో పథకాలు కైవసం



**అనంతపురం, ఏప్రిల్ 16, మనంన్యూస్ :** స్కేటింగ్ క్రీడలో హీన ఫైజా చిచ్చరపిడుగుగా మారింది. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నఇర్ఫాన్‌కుమార్తె ఆరేళ్ల వయసులోనే అబ్బురపరిచే ప్రతిభతో ఆ బాలిక అత్యద్భుత ఫలితాలు సాధిస్తోంది. అనంతపురం లక్ష్మి సినర్జీ స్కూల్లో చదువుతున్న ఈ బాలిక 2022లో ప్రాక్టీస్ మొదలుపెట్టి 2024 అనంతపురం జిల్లా స్థాయిలో జరిగిన స్కేటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. అనంతరం కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఒక బ్రాంచ్‌ఒకసిల్వర్‌మెడల్ సొంతం చేసుకుంది. 2024 గోవాలో జరిగిన నేషనల్ పోటీల్లో బ్రాంచ్‌మెడల్‌సాధించడంతోపాటుగోల్డ్ మెడల్ కైవసంచేసుకుంది. 2025 పంజాబ్ రాష్ట్రంలో జరిగిన పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించింది.

# తపాలా కార్యాలయాలలో భీమా చేయండి ధీమాగా ఉండండి

- మడకశిర తపాల శాఖ అధికారి జిలాన్ భాషా



**అమరాపురం, ఏప్రిల్ 16, మనంన్యూస్:** తపాలా కార్యాలయాలలో భీమా చేయండి ధీమాగా జీవించాలని మడకశిర తపాలా శాఖ అధికారి జిలాన్ బాషా తెలిపారు.అమరాపురం మండల కేంద్రం, పంచాయతీ కేంద్రమైన తమ్మడేపల్లిలలో బుధవారం స్థానిక తపాలా శాఖ ఆధ్వర్యంలో భీమా పాలసీలు పట్ల అవగాహన, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు అమరాపురం తపాలా కార్యాలయం అధికారి రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు తపాల కార్యాలయాలలో బీమా చేయడం వల్ల రాబోయే కాలంలో ధీమాగా ఉండవచ్చున్నారు.తపాల శాఖ ఎస్పీ, ఐపిఓల ఆదేశాల మేరకు అమరాపురం, అమరాపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు తపాలా భీమా పై ప్రజలకు అవగాహన కల్పించెందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ తీసుకొని భవిష్యత్తులో పాలసీ తీసుకున్న వ్యక్తి అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం జరిగితే మంచి భీమా మొత్తం వస్తుందని అయన తెలిపారు. దీనివల్ల కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు ఉంటుందన్నారు.ఈ సదావకాశాన్ని మండలంలోని ప్రజలు అన్ని పోస్ట్ ఆఫీస్ లో తపాలా బీమా ను ఉపయోగించుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాల సిబ్బంది అగ్రహారం చంద్రశేఖర్, వలస నాగేంద్ర ప్రసాద్, తమ్మడేపల్లి నగే గౌడ, మద్దనకుంట హనుమంతరాయ, హల్కూరు మధుసూదన్, చిట్నడుకు పనింద్ర, ఆలదపల్లి భానుప్రియ, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# గుడిబండ శ్రీ తుమ్మల మారెమ్మకు ప్రత్యేక పూజలు

- చిన్న పిల్లలు పురిటి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం దినకర్



**గుడిబండ,ఏప్రిల్ 16,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ గ్రామ దేవతశ్రీతుమ్మల మారెమ్మకు బుధవారం చిన్న పిల్లలు,పురిటి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.దినకర్ అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. మహమంగళ హారతీ,తీర్థ ప్రసాదం స్వీకరించారు.శ్రీ తుమ్మల మారెమ్మను దర్శించుకుని తమ మొక్కు బడులను తీర్చుకున్నారు.అనంతరం దేవస్థానం పూజారప్ప తిప్పేస్వామి డాక్టర్ దినకర్ కుశాలువాకప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించిన దీవించారు.ఈ కార్యక్రమంలోడాక్టర్‌కుటుంబసభ్యులు, చెల్లెమ్మ సవిత,శాంతరామ్‌కంటి అస్పత్రి, డాక్టర్ దినకర్ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం క్యాంపుఆర్గనైజర్‌సురేష్,వెలుగు అధికారి ఎస్ఆర్ నాగరాజు, ఏపీఎం తిప్పన్న, సీసీ లు దేవరాజు,రామాంజినేయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ వైతాళికుడు వీరేశలింగం పంతులు

- రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 16, మనంన్యూస్ :** ఆనాటి సమాజాన్ని పట్టి పీడించిన మూఢనమ్మకాల నిర్మూలనకు మొట్టమొదటిసారిగా కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగమేనని ఎస్కేయూ విశ్రాంత ఆచార్యులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కందుకూరి వీరేశలింగం 177వ జయంతి సందర్భంగా జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో "కందుకూరి వీరేశలింగం జీవితం-స్ఫూర్తి " అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాచపాలెం మాట్లాడుతూ కొంతమంది మహానుభావులను గుర్తు చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. తద్వారా వారు చెప్పిన మాటలు గుర్తు కొస్తాయని, ఆ రకంగా వీరేశలింగం పంతులు చెప్పిన " చిరిగిన చొక్కాఅయినావేసుకో..ఒకమంచిపుస్తకం కొనుక్కో" అన్న మాట గుర్తుకొచ్చిందని ఆయన న్నారు. ఈరోజు చెబుతున్న శాస్త్రీయ దృక్పథం గురించి 150 ఏళ్ల క్రితమే కందుకూరి వీరేశలింగం ప్రచారం చేశారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో పేరుకుపోయిన అనేక దురాగాతలపై ఆనాడే ఆయన గళం విప్పారని అన్నారు. నవయుగ వైతాళికుడిగా పేరుగాంచిన వీరేశలింగం సమాజంలో ఉన్న అసమానతలు తొలగాలంటే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని అప్పుడే అనుకున్న సమ సమాజ నిర్మాణం జరుగుతుందని వెలుగెత్తి చాటిన మహనీయుడు వీరేశలింగం పంతులని రాచపాలెం స్పష్టం చేశారు. నమ్మిన సిద్ధాంతాన్ని అమలు జరపడానికి తన ఆస్తి మొత్తాన్ని రాసిచ్చిన గొప్ప త్యాగశీలి పంతులని ఆయనన్నారు. వీరేశలింగం పంతులు గొప్ప మానవతావాదని..



చాందసవాదం నిర్మూలించబడాలంటే బాలికలు చదువుకోవాలని చెప్పడమే కాక దానిని ఆచరణలో పెట్టిన గొప్ప వ్యక్తని సమతా జిల్లా కన్వీనర్ డాక్టర్‌పి.ప్రసూనఅన్నారురర.గాంగే నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక, జెవివి రాష్ట్ర ఎడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్, సీనియర్ నాయకులురోగప్ప,నగరకమిటీ సభ్యులు రామిరెడ్డి, ముత్యాలు, ప్రసాద్ రెడ్డి, తిరుపాలు, ప్రసాద్, లక్ష్మీనారాయణ,షాజహాన్,మారెన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల రైతుల పట్ల శ్రద్ధ

- డ్రిప్ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె ఏప్రిల్ 16 మనంన్యూస్** : శింగనమల నియోజకవర్గానికి చెందిన నార్పల మండల కేంద్రంలో నిర్వహించిన సూక్ష్మ సేద్య పరికరాల పంపిణీ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో పాటు, సూక్ష్మ సేద్యం ప్రాధాన్యతను వివరించారు.డ్రిప్ సేద్య విధానంవల్ల నీటి పొదుపుతో పాటు తక్కువ ఖర్చులో అధిక దిగుబడులు సాధించవచ్చని, ఇది రైతుల ఆర్థిక స్థితి మెరుగుపర్చేలా సహాయపడుతుందని పేర్కొన్నారు. నీటి వినియోగం తగ్గడంతో పాటు ఎరువులు, మందుల వాడకం తగ్గడం వల్ల రైతులకు దీర్ఘకాలిక లాభాలు కలుగుతాయని తెలిపారు.పరికరాలు పొందిన రైతులు వాటిని సమర్థంగా వినియోగించి ఆశించిన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# స్టేట్ ఫస్ట్ షబానాజ్‌కి శస్త్ర కాలేజ్ గురువుల చేత ఘన సన్మానం

**గుంతకల్లు ఏప్రిల్ 16 మనం న్యూస్** : రాష్ట్రస్థాయిలో ఘనత సాధించిన స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ షబానాజ్ ఇంటర్ ఫలితాల్లో సాధించడానికి ఆమెకు ఎంతో కృషిచేసి చదువు చెప్పిన శస్త్ర కాలేజ్ ఉపాధ్యాయ గురువులు చేత ఘన సన్మానం అందుకుంది. బుధవారం శస్త్ర కాలేజ్ ఆవారంలోని మీటింగ్ హాల్లో నిర్వహించిన సభలో పెద్ద ఎత్తున కాలేజీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ చంద్రశేఖర్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ ఏ వెంకటరమణ ఉపాధ్యాయ బృందం ఈ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మొట్టమొదటిసారి మన గుంతకల్లులో ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ఫస్ట్ ర్యాంక్ తీసుకొచ్చిన షబానాజ్ కు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకమైన గౌరవం ఇచ్చి ఆమెకు సత్కరించారు. అదేవిధంగా శస్త్ర కాలేజీలో మరికొందరు మంచిర్యాంకు సంపాదించి శస్త్ర కాలేజ్ గౌరవం నిలబెట్టినవిద్యార్థులకుసన్మానంచేశారు.ఇలాంటిఅవరోధాలుఎన్నో అందుకోవాలనిఉపాధ్యాయులుఆమెకీర్తినికొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, శాస్త్ర కాలేజ్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చిందనూరు నాగరాజు పెద్ద బ్లాక్ మెయిలర్

### బహుజన సమాజ్ పార్టీ రాయదుర్గం సీనియర్ నాయకుడు ఉలిగప్ప సంచలన వ్యాఖ్యలు



**అనంతపురం అగ్రికల్చర్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు ఉల్లిగప్ప బుధవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఉలిగప్ప ఒక వీడియోతో పాటు రెండు ప్రకటనలు విడుదల చేశారు. మీడియా కోసం ప్రత్యేకంగా ఒక ప్రకటన, అదే విధంగా చిందనూరు నాగరాజు రాయదుర్గం నియోజకవర్గంలో బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్న తీరును ప్రజలకు వివరించడం కోసం మరొక ప్రకటన విడుదల చేశారు. ఉల్లిగప్ప తెలిపిన వివరాల ప్రకారం.. చిందనూరు నాగరాజు పెద్ద బ్లాక్ మెయిలర్ అని, అందరిని బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేసుకుంటున్నాడని ఉలిగప్ప సంచలన వ్యాఖ్యలు చేశారు. తొలిసారిగా జగనన్న లే అవుట్ లకు చెందిన భూమి కొనుగోలు చేసిన కొంతమంది రాజకీయ నాయకుల విషయంలో మోసపోయిన రైతులకు న్యాయం చేస్తానని బహుజన సమాజ్ పార్టీకి చెందిన ఉలిగప్ప, జానకిరామ్, రామాంజినేయులు, మొదలగు నాయకులతో కలిసి పెద్దఎత్తున ధర్నాలు రాస్తారోకులు చేయించి, నష్టపోయిన రైతులకు అండగా నిలబడకుండా పోయి భూమి కొనుగోలు చేసిన అక్రమార్కులతో చేతులు కలిపి భారీ మొత్తంలో ముడుపులు తీసుకుని సైలెంట్ అయిపోయాడు అన్నారు. దీంతో రాయదుర్గం ప్రజలకు చిందనూరు బాగోతం పూర్తిగా అర్థం అయిపోయిందన్నారు. కొంత మంది రైతులకు పట్టాలు చేయిస్తానని లక్షల్లో మింగాడని ఇసుక మాఫియా చేస్తున్నారని అధికార పార్టీ నాయకులను బెదిరించి వేలకు వేలు గుంజడని ఆరోపించారు. రాయదుర్గం నియోజకవర్గంలో సింధనూరు నాగరాజు ఆగడాలు పెట్రేగిపోతున్నాయి అని ఉలిగప్ప ఆవేదన వ్యక్తం చేశారు.స్వార్థానికిపార్టీనివాడుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. పార్టీ బలోపేతంకోసం ఒక్క మండల స్థాయిలో నైనా ఒక్క కమిటీ నైనా వేసావా అని ప్రశ్నించాడు. గత ఎలక్షన్లలో కేవలం 700 ఓట్లు మాత్రమే వచ్చాయి, రాయదుర్గం నియోజకవర్గంలోచిందనూరునాగరాజునుఒక కమెడియన్ గా చూస్తున్నారని పేర్కొన్నాడు. పార్టీ బలోపేతం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారిని కలుపుకొని పని చేయాలే తప్ప నాకు నేనే సుప్రీమ్ అని అనుకొంటే రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు బుద్ధి చెప్తారు అన్నాడు. రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్‌తో కలిసి నీ బండారం బయటపెట్టి సాక్ష్యధారాలతో నిరూపిస్తామని హెచ్చరించారు.

చిందనూరు నాగరాజు డబ్బులు వసూలు చేసిన వివరాలు.. చిందనూరు నాగరాజు డబ్బులు వసూలు చేసిన 15 అంశాలను మాత్రమే వివరిస్తున్నట్లు ఉలిగెప్ప తెలిపారు. వందల మంది వద్ద చిందనూరు నాగరాజు బ్లాక్మెయిలింగ్ చేసి డబ్బులు వసూలు చేశాడని పేర్కొన్నాడు. రాయదుర్గం పట్టణంలోని జగనన్న లే అవుట్, మున్సిపల్ ఆఫీస్, క్వారీల బ్లాస్టింగ్, మట్టి మాఫియా, ఇసుక మాఫియా, ఇద్దరు ఆర్ఎంపీల వద్ద, ఫీల్డ్ అసిస్టెంట్ ల దగ్గర, రైతు దగ్గర పట్టాలు చేసి ఇస్తానని, క్వారీల వాళ్ళ దగ్గర, డీలర్స్, మురుడి గ్రామంలో లక్షల రూపాయల, ఉడేగోళం లక్షల రూపాయలు, ప్రసన్న వెంకటరమణ స్వామి గుడి విషయంలో ముడుపులు, మెడికల్ స్టోర్ దగ్గర డబ్బులు, రాయదుర్గంలో భూములకు పట్టాలు ఇప్పిస్తానని డబ్బులు వస్తువులు చేశాడని ఉలిగప్ప పేర్కొన్నారు.

జిల్లా అధ్యక్షుడు కాసాని నాగరాజు అవగాహనతో మాట్లాడాలి.. రాయదుర్గంలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షుడు కాసాని నాగరాజు అసలు రాయదుర్గం నియోజకవర్గంలో ఏమి జరుగుతుందన్న విషయంపై కాస్తయినా అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని ఉల్లిగప్ప అన్నారు. కనీసం వ్యక్తుల పేర్లు కూడా తెలియనిమీరుఎలామాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఆరు నెలల క్రితమే ఉలిగప్ప, జానకిరామ్, రామాంజినేయులు అను వ్యక్తులను బహుజన సమాజ్ పార్టీ నుండి సస్పెండ్ చేశారని చెప్తున్నారు, సస్పెండ్ చేసి ఉంటే సస్పెండ్ చేసినట్టు ఆధారాలు ఇవ్వాలి అని అడిగారు. తాము వేరే పార్టీలలో పని చేసినట్టు ఏమైనా ఉంటే ఆధారాలు చూపాలన్నారు.ఎవరు పనిచేస్తున్నారో వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు. ఎల్కేజీ, యూకేజీ పిల్లాడు మాట్లాడినట్టు అమాయకంగా మాట్లాడి గౌరవప్రదమైన జిల్లా అధ్యక్షుల పదవికి ప్రజల్లో అప్రతిష్ట తేవద్దని హితవు పలికారు.

# కాశినాయన నూతన గుడి ప్రారంభోత్సవంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఏప్రిల్ 16 మనం న్యూస్** : మండలంలోని పాత కొత్తచెరువు గ్రామంలో కాశీనాయన నూతన గుడి ప్రారంభోత్సవంలో బుధవారం ముఖ్య అతిథులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లా డుతూ.. పాత కొత్త చెరువు గ్రామస్తులకు ఈ గుడిలో ఉన్నటువంటి బోరు నీరే ఉపయో గిస్తున్నారని ఆ బోరు నీటిని కూడా గ్రామస్తులకు పూర్తిస్థాయిలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా గుడికి సంబంధించిన ప్రాంగణం ప్రహరీ గోడను కూడా నిర్మించుకునేందుకు సహకరిస్తానని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సర్పంచ్ అభ్యర్థి గోపాల్, టిడిపి కౌన్సిలర్ ప్రభాకర్, నందీశ్వర్,టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నారాయణ డిగ్రీ కాలేజ్ నిర్మాణానికి భూమి పూజ

### గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఏప్రిల్ 16 మనంన్యూస్ :** పట్టణంలోని పాత గుంతకల్లు అంకాలమ్మ గుడి వీధిలో టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ సంబంధించిన స్థలంలో నారాయణ నూతన డిగ్రీ కళాశాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్‌మండలఇన్చార్జిగుమ్మనూరునారాయణస్వామిపాల్గొన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమంలో గడ్డపారుతో తవ్వి ప్రారంభించారు. ఈకార్యక్రమంలోటిడిపినాయకులుచింతలంపల్లి ధనుంజయ,చింతలంపల్లివిజయ్,టిడిపివాల్మీకిసాధికార జిల్లా అధ్యక్షులు న్యాయవాది ప్రతాప్ నాయుడు,గుమ్మనూరు వెంకటేష్, కౌన్సిలర్ ఉడదాల ప్రభాకర్, గుడ్ ఫిటింగ్ అంజి, నందిశ్వర్,గుజిరి ఖాజా, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# చిన్న తరహా నీటి వనరుల గణనపై సమావేశం

**అమరాపురం,ఏప్రిల్ 16,మనంన్యూస్**: అమరాపురం తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఏఎస్ఓ రమణ నాయక్ ఆధ్వర్యంలో చిన్న తరహా నీటి వనరులగణనపట్లమండలంలోనివిఆర్ఓ లతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరు బావులు, గొట్టపు బావులు, భూగర్భ ఉపరితలజలాలసర్వేగురించిక్షుణ్ణంగావివరించారు. మండలంలోని విఆర్ఓలు వారివారి పరిధిలోని బోరు బావులు పనిచేస్తున్నాయా? లేదా? ఎన్ని వినియోగంలో ఉన్నాయి.తదితర వాటిపై సర్వే చేసి సర్వే రిపోర్ట్ ను అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ విన్సెంట్ పాల్, మండలంలోని విఆర్ఓలు మహేంద్ర,అమ్మాజమ్మ,శివకుమార్,రవి కుమార్,లక్ష్మీ పాల్గొన్నారు.



## గురు స్వాములు తిమ్మప్ప, నాగప్ప ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ స్వాముల ఇరుముడి



**కనేకల్లు ఏప్రిల్ 16 మనం న్యూస్ :** మండల కేంద్రం లోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు బుధవారం కేరళ శ్రీ అయ్యప్ప స్వామి విషు పూజ స్వామి దర్శనార్థం కనేకల్ దేవాలయంలో గురుస్వాములు తిమ్మప్ప నాగప్ప ఆధ్వర్యంలో స్వామి అయ్యప్ప మాలధారణ స్వాములకు ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం బయలుదేరారు. ఈ మేరకు స్వామివారికి ఉదయాన్నే వివిధ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గురు స్వామి తిమ్మప్ప మాట్లాడుతూ విష్ యు పూజ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం వినయ్ స్వామి బాలకృష్ణ స్వామి నాగార్జున స్వామి సుధాకర్ స్వామి ప్రశాంత స్వామి ఇరుముడి కార్యక్రమం కట్టుకొని మాల ధరించిన స్వాములు శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం బయలుదేరారు అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ నుండి జనవరి వరకు మాలధారణ వేసి శబరిమల కి పోయేవారు ఏడాది విషు పూజ కోసం మాలలు వేశారన్నారు. ఇరుముడి కార్యక్రమం అయిన తర్వాత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఇరుముడి తలమీద పెట్టుకుని శరణు ఘోష చెప్పుకుంటూ శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం టెంపో బస్సులో శబరిమలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు,అయ్యప్ప మాలధారణ స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సేవల సమస్యల పరిష్కార శిబిరం




**రాయదుర్గం ఏప్రిల్ 16 మనం న్యూస్:** పట్టణంలో బిఎస్ ఎన్ ల్ కస్టమర్ సర్వీస్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బియస్ ఎన్ ల్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగానే నెలలో వినియోగదారుల సేవల సమస్యల పరిష్కార శిబిరంలో భాగంగా బుధవారం ఉదయం 10:30 సాయంత్రం 5:00 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మొబైల్ సిమ్ సేవలు, ఎఫ్‌టిటి హెచ్ (ఫైబర్ ఇంటర్నెట్ ) ఇతరేతర బి ఎస్ ఎన్ ఎల్ సేవలకు సమబందించి సమస్యలు పరిష్కారించబడును.కావున వినియోగ దారులుతమసేవలసమస్యపరిష్కారంకొరకునూతన సేవలు కొరకు తప్పకుండ శిబిర కార్యక్రమానికి విచ్చేసి సద్వినియోగపరుచుకోవాలని కోరారు.మొత్తం అర్జీదారులునుండి27 స్వీకరించినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లేనిచోట నెట్వర్క్ సమస్యలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో బి ఎస్ ఎన్ఎల్సిమ్స్డిస్ట్రిబ్యూటర్జిటిఓగురురాజ్,హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోషణ్ పక్వాడ వారోత్సవాలు కార్యక్రమం

**కూడేరు ఏప్రిల్ 16 మనంన్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోనికూడేరు గ్రామంనందుఅంగన్వాడికేంద్రాలలో2,3 సెంటర్లలో ఘనంగా పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం జరిగినది,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని యం ఏ యం,ఎస్ ఏ యం పిల్లలను గుర్తించి వయసుకు తగ్గ బరువు బరువుకు తగ్గ ఎత్తుఉన్నారోలేదోగుర్తించిపిల్లలకు తగు జాగ్రత్త తీసుకోవాలని పిల్లలతల్లులకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారముపై తగుసూచనలు ఇవ్వడం జరిగినది,ఈ కార్యక్రమంలో ఏ ఎన్ యం సుశీల, అంగన్వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి,కళావతి, ఆశా వర్కర్ వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై ముమ్మర ప్రచారం నిర్వహించాలి

### డి.యం.అండ్.హెచ్.ఓ డా.ఈ.బి.దేవి



**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్ ప్రతినిధి :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్.ఈ.బి. దేవి సిబ్బందిని ఆదేశించారు. బుధ వారం తన కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా డా.ఈ. బి.దేవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రసార మాధ్యమాలు, సినిమా థియేటర్లు, ఆకాశవాణి కార్యక్రమ ప్రసా రాల్లో విరామం మధ్యలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై తయారు చేయబడిన ఆడియో,వీడియో క్లిప్పింగులను ప్రసారం చేయాల న్నారు.ఆడపిల్లల విలువ ప్రజలకు తెలిపి తద్వారా జిల్లాలో లింగ నిష్పత్తిని, ఆడపిల్లల పుట్టుకను పెంచే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుం దన్నారు.అదేవిధంగా జిల్లాలోని అన్ని పబ్లిక్ ప్రదేశాలలో రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యత పై వాల్ రైటింగ్స్ రాయడం జరుగుతున్నద న్నారు. అలాగే జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వారి సమక్షంలో ప్రజలందరికీ మండల కేంద్రం పరిధిలో క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలిపేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా వివరాలను జిల్లా కార్యాలయానికి సకాలంలో పంపాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కమిటీ సభ్యులు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై తమ తమ విలువైన అభిప్రాయాలను తెలిపారు. చర్చించి తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఎన్.హెచ్.ఎం. ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి శంకర్, చిన్నపిల్లల నిపుణులు డా. రవి కుమార్, స్త్రీల వ్యాధి నిపుణులు డా. రేణుక ప్యాథలజిస్ట్ డా. శ్రావణి, ఆర్.డి.టి సంస్థ డా. దుర్గేశ్,డి పి ఆర్ ఓ. గురుస్వామి,రెడ్స్ సంస్థ ప్రతినిధి భానూజా, ఐ.సి. డి.యస్ చంద్రకళ, డెమో త్యాగరాజు, గంగాధర్ , వెంకటేష్,విజయ్,కిరణ్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షల శిబిరం

### - సమాజ సేవకులకు సత్కారం



**ధర్మవరం ఏప్రిల్ 16 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలో శ్రీ చౌడేశ్వరి సేవా సమితి, జాతీయ సేవా పథకంల వారు సంయుక్తంగా బుధవారం రక్త గ్రూప్ నిర్ధారణ,రక్తపోటు పరీక్షల శిబిరంను నిర్వహించారు. శిబిరాన్ని క్యాంపు నిర్వాహకులు బీరే శ్రీరాములు, ప్రణాలిక రూపకర్త సత్య నిర్ధరణ్, యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కేతా లోకేష్, కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డా. బి.గోపాల్ నాయక్, మీ ఫౌండేషన్ ప్రతినిధి కేతా లోకేష్, అవతర్ మెహెర్ బాబా వృద్ధుల విద్యా శిబిరం సభ్యులు పి. సుజాత, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ ఎస్.అశోక్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్త బి.అరుణలు పాల్గొన్నారు.కార్యక్రమంలో 120 మంది సభ్యులు పాల్గొని రక్త గ్రూపు నిర్ధరణ పరీక్షలు చేయిం చుకున్నారు. ఈ సందర్భంగా డా.బి. గోపాల్ నాయక్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని ఎన్‌జిఓలసహకారంతో వేసవి సెలవుల అనంతరం పట్టణంలోని ప్రతి వార్డులో ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమంలోఎన్.ఎస్.ఎస్ యూనిట్ వాలంటీర్లు పాల్గొంటా రన్నారు. అనంతరం సమాజ సేవకు లైనయస్.అశోక్ రెడ్డి, బి. అరుణలను సత్క రిం చారు. గత 15 ఏళ్ళ నుండి వైద్య శిబిరాలలో పాల్గొంటూ విశేష సేవలు అందించిన వారిని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఆదర్శ సేవా సంఘం చెన్నప్రకాశ్, తదితరులు సన్మానించారు.



## కార్బైడ్ రహిత పండ్ల వినియోగంతో ప్రజారోగ్యాన్ని కాపాడదాం

### - ఆహార సురక్షణ,ప్రమాణాల చట్టం-2006 పటిష్టంగా అమలు చేయాలి - జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి, ఏప్రిల్ 16 మనంన్యూస్ :** కార్బైడ్ రహిత పండ్ల వినియోగంతో ప్రజారోగ్యాన్ని కాపాడదాం, అని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్పేర్కొన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన చాంబర్ నందు ఆహార సురక్షణ మరియు ప్రమాణాల చట్టం-2006 అమలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదా రులకు, పండ్ల వర్తులకు తెలియజేయడమే ఏమనగా మామిడి, అరటి, బొప్పాయి, దానిమ్మ పండ్లు క్యాల్షియం కార్బైడ్ మరియు ఇతర హానికర రసాయనాలతో కృత్తిమంగా పరిపక్వత చెంది వాటి వినియోగం వలన ప్రజలలో వివిధ ఆరోగ్య సమస్యలుఉత్పన్నమవుతాయి తెలిపారు. క్యాల్షి యంకార్బైడ్ఉపయోగించిఎవరైనాపండ్ల వ్యాపా రాలు కృత్రిమంగా మగ్గబె డుతున్నట్లు మరియు అమ్మకం చట్టరీత్యా శిక్షింపబడే నేరం అందుకు



ఆరునెలలు వరకు జైలు శిక్ష మరియు 1,00,000 రూపాయల వరకు జరిమానా విధించబడును ఎవరైనా పండ్ల వ్యాపారులు కృత్రిమంగా మగ్గ పెడుతున్నట్లు అనుమానించిన వెంటనే ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేయవలసిందిగా మనవిమొబైల్నెంబర్ 9441463315. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ జానకి రామయ్య కాలనీ, పుట్టపర్తి కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పి. తస్లిమా, ఎస్ రామచంద్ర గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి ఏ సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మున్సిపాలిటీ కమిషనర్ ప్రహల్లాద, ఆర్టీవో తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనుమ మారెమ్మకు ప్రత్యేక పూజలు

### - భక్తులను ప్రజలను ఆకట్టుకున్న పోతురాజుల ప్రత్యేక పూజలు

**మడకశిర,ఏప్రిల్ 16,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో శ్రీ కనుమ మారెమ్మ జాతర మహోత్సవంలో భాగంగా బుధవారం శ్రీ కనుమ మారెమ్మ,శ్రీ కొల్లాపురదమ్మ,శ్రీ వడిసలమ్మ అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహ మంగళ హారతీ,తీర్థ ప్రసాదం వినియోగించారు. సాయంత్రం 5గంటలనుండి పోతు రాజుల ప్రత్యేక పూజ కార్యక్రమాలు భక్తులను,ప్రజలను ఎంత గానో ఆకట్టుకున్నాయి.అమావారి హారత(దీపాలు) ఉత్సవం భక్తిశ్రద్దలతో ప్రశాంత వాతావరణలో శాంతి యుతంగా జరగడంతో పట్టణ వాసులు ఊపిరి పీల్చుకున్నారు.అమ్మవారి జాతర మహో త్సవంలో ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశాలమేరకు, పెనుకొండ డిఎస్పీ నరసింగరావు ఆధ్వర్యంలో మడకశిర అర్బన్ సీఐ ఎస్.నగేష్ బాబు,రూరల్ సీఐ రాజ్ కుమార్,తమ పోలీసు సిబ్బందితో ముందు జాగ్రత్త చర్యలతో గట్టి బందోబస్తు చేపట్టా



రు.నేడు నాల్గవ రోజైన గురువారం శ్రీ కనుమ మారెమ్మను పట్టణంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆ పిల్లల విషయంలో ఆర్డీటీ సేవలు వెలకట్టలేనివి



- బుద్ధి మాంద్యం పిల్లలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆత్మీయ పలకరింపు
- కదిరి ఆర్డీటీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించిన పరిటాల సునీత
- పిల్లల విషయంలో సిబ్బంది చొరవపై ప్రసంశలు

**అనంతపురం, ఏప్రిల్ 16 మనంన్యూస్ :** బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతానికి గురైన పిల్లల విషయంలో ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తిరుపతి నుంచి తిరుగు ప్రయాణంలో భాగంగా ఆమె కదిరి సమీపంలోని ఆర్డీటీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడున్న బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతాని గురైన పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి.. సిబ్బంది ఎంత మంది ఉన్నారు.. వారికి ఎలాంటి సేవలందుతున్నాయి వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. అలాగే అక్కడి పిల్లలతో మమేకమవుతూ చాలా సేపు ఆ కేంద్రంలోగడిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. మనకు శరీరంలో ఏ అవయం లేకపోయినా జీవించవచ్చు కానీ.. మెదడు పని చేయకపోతే కచ్చితంగా మరొకరి సహాయం అవసరముంటుందన్నారు. కనీసం వారి పనులు వారు కూడా చేసుకోలేని పరిస్థితి ఉంటుందన్నారు. బుద్ధిమాంద్యంపిల్లలైతేకనీసం స్వీయ కార్యక్రమాలు చేసుకోగలుగుతారు కానీ.. మెదడు పక్షవాతానికి గురైన వారికి కచ్చితంగా ఇంకొకరి సాయం కావాలన్నారు. ఇలాంటిఎంతోమందిపిల్లల్నిఆర్డీటీ చేందీసి.. వారి సంరక్షణ చూసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆర్డీటీసంస్థకుఏమిచ్చినాఈ రుణం మాత్రంతీర్చుకోలేమన్నారు. ఇక్కడి సిబ్బంది కూడా పిల్లల విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, ఓపికను అభినందించాల్సిందేనని ఎమ్మెల్యే సునీత అన్నారు



# వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి

**(కూడేరు )ఏప్రిల్ 16 (మనంన్యూస్) :** కూడేరు మండలం మరుట్ల 3వ కాలనీ గ్రామానికి చెందిన, పెండ్లి కుమార్తె, స్రవంతి, పెండ్లి కుమారుడు నల్లబోతుల ధనుంజయ వీరి వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డిఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సిపి వీరన్న, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్నకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు, సత్యనారాయణ,నాగరాజు, నీలకంఠ రెడ్డి, బిరే శ్రీనివాసులు,నరసింహులు తదితరులు వివాహంలో పాల్గొన్నారు.



# గాలి వాన బీభత్సం



**చిలమత్తూరు, ఏప్రిల్ 16, మనంన్యూస్:** మండల పరిధిలో చిలమత్తూరు పంచాయతీ సంజీవరాయునిపల్లి ప్రాంతంలో బుధవారం సాయంకాలం గాలివాన బీభత్సం సృష్టించింది. హోరు గాలికి చెట్లు కూలాయి. తోట పంటలు నేలగొరిగాయి. సంజీవరాయునిపల్లికి చెందిన ఓ రైతు అరటి తోట నేలమట్టమైంది. అరటి తోట కోతసమయంలోఇలా జరగడంతో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంద. మామిడి తోటలు కూడా ఎక్కువ మొత్తంలో నష్టపోయినట్లు సమాచారం. పెద్దవృక్షంరోడ్డుకుఅడ్డంగాపడడంతో రాకపోకల కుఅంతరాయంఏర్పడింది. గాలి వాన కు జరిగిన మరిన్ని నష్ట వివరాలు తెలియాల్సి ఉంది.

## మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల విస్తృత సమావేశం



**డి. హీరెహాల్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మండల వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్టు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం మండలంలోని సోమళాపురం, చెర్లోపల్లి గ్రామాల మధ్యన గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణంలో ఉదయం 10 గంటల సమయంలో మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా ఎమ్మెల్యే,విప్ కాలవ శ్రీనివాసులు హాజరావు తారన్నారు. కావున మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు.

# జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటన ప్రభావం..

### హెలికాప్టర్ పైలట్, కో పైలట్‌లకు పోలీసుల నోటీసులు

**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్ ప్రతినిధి :** వై.సి.పి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ఇటీవల రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించడం జరిగింది. పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన కురబ మజ్జిగ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడం కోసం ఆయన బెంగళూరు నుండి హెలికాప్టర్‌లో రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి విచ్చేసి అక్కడి నుండి రోడ్డు మార్గాన పాపిరెడ్డి పల్లికి వెళ్లి లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి తిరిగి కుంటిమద్ధి హెలిపాడ్ వద్దకు రాగా అది పని చేయడం లేదని పైలట్ చెప్పడంతో వై. ఎస్. జగన్ తిరిగి రోడ్డు మార్గాన కారులో బెంగళూరు కు బయలు దేరి వెళ్లారు. ఇదిలా ఉండగా హెలికాప్టర్ విండ్ షిల్డ్ పనిచేయక పోవడానికి కారణం జనం హెలికాప్టర్ చూడడం కోసం ఎగబడడమేనని తెలిసింది. అయితే హెలికాప్టర్ పైలట్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పిలకు సమాచారం అందించకుండా బెంగళూరు వెళ్లడం జరిగింది. దీనితోహెలికాప్టర్‌పైలట్,కో పైలట్ లకు రామగిరి, చెన్నేకొత్తపల్లి పోలీసులు 161 సి.ఆర్.పి.సి.కింద నోటీసులు జారీ చేశారు. విచారణకు బుధవారం హాజరు కావాలని చిప్సన్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు, పైలట్లకు పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ వారు విచారణకు హాజరు కాలేదు. విండ్ షీల్డ్ దెబ్బతింటే హెలికాప్టర్‌ను ఏ విధంగా టేకాఫ్ చేశారని, డెస్టినేషన్ పాయింట్‌కు వెళ్లకుండా హెలికాప్టర్‌ను ఎక్కడికి తీసుకెళ్లారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. కుంటిమద్ది హెలిపాడ్‌లో ఏం జరిగిందన్న దానిపై వివరణ ఇవ్వాలంటూ పైలట్ అనిల్ కుమార్‌తో పాటు కో పైలట్ శ్రయాజ్ జైన్‌కు నోటీసులు జారీ చేశారు. అయితేకనీస సమాచారం ఇవ్వకుండా ఏ విధంగా హెలికాప్టర్ టేకాఫ్ చేశారో చెప్పాలని సీకే పల్లి పోలీసులు వివరణ కోరారు.

# ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ వార్షికోత్సవం



**అనంతపురం, ఏప్రిల్ 16 మనంన్యూస్ :** అనంతపురం రాంనగర్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద ఉన్న ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ రెండవ వార్షికోత్సవవేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్, కొర్రకోడు స్కూల్ అసిస్టెంట్ విజయలక్ష్మి, బెస్త సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మేక చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జస్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో చిన్నారి విద్యార్థులకు సకల వసతులుకల్పించామని,ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారంతో ఆల్ఫాబెట్జ్ దినదినఅభివృద్ధి చెందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# రేపటి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

– జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి

**అగళి,ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు గ్రామం వద్ద గల 33 /11 కె.వి విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమానికి శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ వెల్ఫేర్, చేనేత జౌళిశాఖ మంత్రి సవితమ్మ హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేయుచున్నారు. కావున నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు కలిసి కార్యక్రమాన్ని జడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమారస్వామి విజయవంతం చేయాలని కోరారు. విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం ఆగళి మండలం ఇనుగలూరు లో రేపు (శుక్రవారం) మధ్యాహ్నం ఒంటిగంటకు కార్యక్రమం ఉంటుందన్నారు.

# దేశం నేత కుమారుడి వివాహానికి హాజరైన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ఏప్రిల్ 16 మనం న్యూస్ బ్యూరో :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ బుధవారం పట్టణంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో గల ఎం.వై.ఆర్ కళ్యాణ మండపంలో పసుపుల నారాయణరెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డితో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ షిర్డి సాయి బాబా దేవాలయంలో ఘనంగా శ్రీ సంకష్ట హర గణపతి పూజలు

**మడకశిర,ఏప్రిల్ 16,మనంన్యూస్:** మడకశిరపట్టణంలోనిశ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంలో బుధవారం రాత్రి శ్రీ సంకష్ట హర గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గణపతికి ప్రత్యేక అలంకరణ చేసి,మహా మంగళహారతీతీర్థప్రసాదం స్వీకరించారు. పట్టణంలోనిభక్తులు,మహిళలు హాజరై ప్రత్యేకపూజలుజరిపించారు. కార్యక్ర మంలోఅధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

